రచయితల మహాసభలకు సాహితీవేత్తలకు ఆహ్వానం

చిక్కడపల్లి, ఆగస్టు 24 (ఆన్‌లైన్): విశ్వసాహితి సాహితీసంస్థ ఆధ్వర్యంలో వచ్చే నెల 16వ తేదీ నుంచి 18 వరకు మూడురోజులపాటు నగరంలో అఖిలభారత తెలుగు రచయితల మహాసభలను నిర్వహిస్తున్నట్లు సంస్థ అధినేత, సాహితీవేత్త డాక్టర్ పోతుకూచి సాంబశివరావు తెలిపారు. 16వ తేదీన సాయంత్రం 5.30 గంటలకు త్యాగరాయ గానసభలో. 17, 18 తేదీలలో నగర కేంద్ర గ్రంథాలయంలో ఈ కార్యక్రమాలు జరుగుతాయని, ఈ మహాసభలలో పాల్గొనే ఆసక్తి ఉన్న సాహితీవేత్తలు, రచయితలు 040- 27533177, 9959735618 ఫోన్ నెంబర్లలో సంప్రదించాలన్నారు.

'సంస్థాన విమోచన దినోత్సవాన్ని నిర్వహిస్తాం'

ఆల్వాల్, ఆగస్టు 24 (ఆన్‌లైన్): 38 సంవత్సరాలుగా నిర్వహిస్తున్నట్లుగానే ఈ యేడాది సెప్టెంబర్ 17వ తేదీన హైదరాబాద్ సంస్థాన విమోచన దినోత్సవాన్ని ఘనంగా నిర్వహిస్తామని ఆంధ్రప్రదేశ్ స్వాతంత్ర్య సమరయోధుల సంస్థ అధ్యక్షుడు నల్లా మాధవ రావు ఒక ప్రకటనలో తెలిపారు. విశాలాంధ్ర ఏర్పాటు కోసం సుమారు 7 వేల మంది స్వాతంత్ర్య సమరయోధులు బలిదానం చేసుకున్నారని, నిజాం నిరంకుశ పాలనకు, రాక్షస రజాకార్లతో పోరాడి హైదరాబాద్ సంస్థానాన్ని స్వతంత్ర భారతదేశంలో విలీనం చేయడం జరిగిందన్నారు. హైదరాబాద్ విమోచనం తర్వాత బాషా ప్రయుక్త రాష్ట్రాల ప్రకారం తెలంగాణను ఆంధ్రాలో కలిపి విశాలాంధ్రను ఏర్పాటుచేయాలని, మరాఠీ మాట్లాడేవారిని మహారాష్ట్రలో, కన్నడిగులను కర్ణాటకలో, తెలుగుమాట్లాడేవారితో అంధ్ర రాష్ట్రాన్ని ఏర్పాటు చేయాలని 1946లో జరిగిన బహిరంగ సభలో తీర్మానించబడినదన్నారు. ప్రజలకు ఆనాడు జరిగిన చరిత్ర గురించి ఈ సమావేశంలో వివరిస్తామని ఆయన తెలిపారు.

సిటీ డైరీ

- చిక్కడపల్లి: త్యాగరాయ గాన సభలో నటుడు రేలంగి వెంకట్రామయ్య శత జయంతి ఉత్సవాలు సా. 5 గంటలకు.
- సైఫాబాద్: రవీంద్రభారతిలో తుమ్మారి టి.పి. స్నేహ భరతనాట్య అరంగేట్రం సా. 6.30 గంటలకు.
- ఖైరతాబాద్: ప్రెస్‌క్లబ్‌లో సంఘ సంస్కర్త, ఋషి పుంగవులు నారాయణగురు జన్మదినోత్సవం మ. 2 గంటలకు.
- బాగ్‌లింగంపల్లి: సుందరయ్య కళా నిలయంలో కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల, పబ్లిక్ సెక్టార్ ఉద్యోగులు, ఉపాధ్యాయుల, కార్మికుల రక్షణ శాఖ ఉద్యోగుల రాష్ట్ర సదస్సు మ. 2గంటలకు.
- బంజారాహిల్స్: తాజ్ డెక్కన్‌లో పెయింటింగ్ ఎగ్జిబిషన్ సా. 6.30 గంటలకు ప్రారంభోత్సవం.
- ఖైరతాబాద్: విశ్వేశ్వరయ్య భవన్‌లో 'జామెట్రికల్ డైమెన్షనింగ్ అండ్ టోలెరెన్సింగ్ బేసిక్ ఇంజనీరింగ్ కాంపొనెంట్స్' అంశంపై డాక్టర్ సత్యనారాయణచే ప్రసంగం సా.5.30 గంటలకు.

'మురికివాడలను తొలగించే ప్రక్రియను ఆపాలి'

ముసిసెర్ చరిపాంస, మల్లణాధిపర్తి కాపు కమిషనర్‌కు వినతి పత్రం అందజేస్తున్న కాపు నాయకులు సాంబ, శ్రీనివాస్, నుమోదీ

రాంనగర్, ఆగస్టు 24 (ఆన్‌లైన్): ఆంధ్రప్రదేశ్ మురికివాడల చట్టం 2010 పేరుతో రాష్ట్ర ప్రభుత్వం పట్టణాల్లోని మురికివాడలను తొలగించే ప్రక్రియను ఆపాలని కోరుతూ పట్టణ పౌరసంఘాల సమాఖ్య గ్రేటర్ హైదరాబాద్ రెసిడెంట్స్ ఫోరం ప్రతినిధులు మున్సిపల్ పరిపాలన, పట్టణాభివృద్ధి కమిషనర్ అండ్ డైరెక్టర్ వీ.రమేష్ బాబు వినతి పత్రం సమర్పించారు. ఫోరం అధ్యక్షుడు పి.సాగర్, కో కన్వీనర్ ఎం.శ్రీనివాస్, జాయింట్ సెక్రటరీ ఎస్.నరసింహదేవులు మాట్లాడుతూ ప్రభుత్వం రూపొందించిన కొత్త చట్టం ప్రకారం మురికివాడల అభివృద్ధికి తోడ్పాటు అందించడం పక్కన పెట్టి బలవంతంగా మురికివాడల వాసులను శివారు ప్రాంతాలకు తరలిస్తున్నారని ఆరోపించారు. 2014 నాటికి రాష్ట్రంలో మురికివాడలు లేని నగరాలుగా మార్చే అందమైన నినాదం మురికివాడలను అష్టదిగ్బంధం చేయడం కాకుండా తొలగించడమే లక్ష్యంగా కనిపిస్తుందని ఆరోపించారు. ఈ చట్టంపై అభ్యంతరాలు స్వీకరించేందుకు మరో రెండు నెలలు గడువు ఇవ్వాలని డిమాండ్ చేశారు. ప్రభుత్వం మురికివాడలను తొలగించే కార్యక్రమాన్ని ఉపసంహరించుకోవాలని లేని పక్షంలో అందోళన చేపడుతామని వారు హెచ్చరించారు.

వికలాంగుల కల్యాణవేదిక ఆశ్రమంలో ఘనంగా రాఖీ వేడుకలు

హైదరాబాద్, ఆగస్టు 24 (ఆన్‌లైన్, సిటీబ్యూరో): వికలాంగుల కళ్యాణవేదిక ఆశ్రమంలో మంగళవారం ఘనంగా రాఖీ వేడుకలు జరిగాయి. ఈ వేడుకలకు మెడికల్ అండ్ హెల్త్ డిపార్ట్‌మెంట్ జాయింట్ డైరెక్టర్ మోతీలాల్ ముఖ్య అతిథిగా హాజరయ్యారు. ఈ సందర్భంగా అయన మాట్లాడుతూ దేశ జనాభాలో 10 శాతం మంది నేత్ర దానం చేసినా అంధత్వంతో బాధపడుతున్న వారందరికీ చూపును ప్రసాదించవచ్చునన్నారు. సహృదయంతో అందరూ ముందుకురావాలని పిలుపు నిచ్చారు. ఆ తరువాత విద్యార్థులు ఆశ్రమానికి స్వంత భవనంతో పాటు ఇతర సదుపాయాలు కల్పిస్తే ఇంకా ఎక్కువ మంది వికలాంగులకు ఆకామిడేషన్ ఇవ్వవచ్చునని ఆయనను కోరారు. ఈ మేరకు సహాయం చేయాలని వేడుకున్నారు. వాస్తవంగా ఈ ఆశ్రమం నగర్‌నగర్‌లోని అద్దెభవనంలో ఉంది. ఇందులో 60 మంది వికలాంగులు ఉన్నారు. వీరంతా వివిధ కళాశాలల్లో చదువుతూ స్వయం ఉపాధి కోసం ఫినాయిల్, ఆగర్ బత్తులు, ఫ్లై-ఫ్రైస్ లాంటి వస్తువులను ఉత్పత్తి చేసి మార్కెట్‌లో అమ్ముతారు. నిజామాబాద్‌కు చెందిన సుభాష్‌గుప్తా అనే అంధుడు కోఠిలోని ఆంధ్రాబ్యాంకులో టెలిఫోన్ ఆపరేటర్‌గా పని చేస్తూ స్వంత ఖర్చులతో ఈ ఆశ్రమాన్ని నిర్వహిస్తున్నాడు. వికలాంగులే స్వయం సమృద్ధితో నిర్వహిస్తున్న ఆశ్రమానికి స్వంత భవనాన్ని సమకూర్చాలని కోరుతున్నారు. రాఖీ ఉత్సవాలలో ఆశ్రమ సూపరింటెండెంట్ విశాల పాల్గొన్నారు.

మహిళల ఆత్మగౌరవాన్ని కాపాడాలని మహిళా సమాఖ్య ర్యాలీ

ర్యాలీ నిర్వహిస్తున్న రాష్ట్ర మహిళా సమాఖ్య నేతలు

రాంనగర్, ఆగస్టు 24 (ఆన్‌లైన్): మహిళల ఆత్మగౌరవాన్ని నిలబెట్టేందుకు పురుషులందరూ కృషి చేయాలని కోరుతూ రాఖీ పండుగను పురస్కరించుకొని ఆంధ్రప్రదేశ్ మహిళా సమాఖ్య ఆధ్వర్యంలో మంగళవారం ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళా సమాఖ్య కార్యదర్శి అరుణ, వాయకురాల్ల బాయదేవి, కరుణ, నాగమల్లేశ్వరి, డాక్టర్ స్నేహశాంతిలు మాట్లాడుతూ రక్షాబంధన్‌ను పురస్కరించుకొని చెల్లెళ్లు అన్నదమ్ములకు రాఖీ కట్టి తమ ఆనందాన్ని పంచుకున్నారని చెప్పారు. అన్నదమ్ములందరూ కెరీర్లో ఆత్మగౌరవాన్ని కాపాడేందుకు కృషి చేయాలని, ఆందరూ జాతిపిత మహాత్మాగాంధీ ఆశయాలను కొనసాగించాలని కోరారు. ఈ కార్యక్రమంలో గీత, గీతారాణి తదితరులు పాల్గొన్నారు.

పారామెడికల్ ఉద్యోగులను రెగ్యులరైజ్ చేయాలి: సీఐటీయూ

కూడిగూడు, ఆగస్టు 24 (ఆన్‌లైన్): డీఎస్సీ ద్వారా నియమించబడి పది సంవత్సరాలుగా సేవలందిస్తున్న పారామెడికల్ ఉద్యోగులను పర్మినెంట్ చేయాలని సీఐటీయూ అధ్యక్షుడు ఎస్. వీరయ్య ప్రభుత్వాన్ని డిమాండ్ కోరారు.

పారామెడికల్ ఉద్యోగులను రెగ్యులర్ చేయాలని డిమాండ్ చేస్తూ యునైటెడ్ మెడికల్ అండ్ హెల్త్ ఎంప్లాయీస్ యూనియన్ అధ్వర్యంలో ఇందిరాపార్కువద్ద చేపట్టిన నిరాహార దీక్షలు మంగళవారానికి ఎనిమిదో రోజుకు చేరుకున్నాయి. దీక్షలకు హాజరైన వీరయ్య మాట్లాడుతూ కార్మిక ఉద్యోగ విధానాలకు వ్యతిరేకంగా సెప్టెంబర్ 7వ తేదీన దేశవ్యాప్తంగా జరిగే సమ్మెతో ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతారని హెచ్చరించారు. ఈ పోరాటంలో కాంట్రాక్ట్ పారామెడికల్ ఉద్యోగులు భాగస్వాములు కావాలని పిలుపునిచ్చారు. ఈ దీక్షలో వాయకులు పి.మధుసూదన్‌రావు, జయరాంరెడ్డి, అబ్దుల్‌కరీం, నాగేశ్వర్‌రావు, భవాని, భాగ్యలక్ష్మి, సునీత, మహబూబ్, నాగరాజు, రాజ్యలక్ష్మి, శోభలత, మీరాకుమారి తదితరులు పాల్గొన్నారు.

తంగెళ్ల శ్రీదేవికి డాక్టరేట్ ప్రదానం

రామంతాపూర్, ఆగస్టు 24 (ఆన్‌లైన్): 'తెలుగు వారపత్రికలు - సాహిత్య విశ్లేషణ' అనే అంశంపై పరిశోధన చేసినందుకుగాను రామంతాపూర్ ఆర్ట్స్ కాలేజీకి చెందిన తంగెళ్ల శ్రీదేవి ఉస్మానియా విశ్వవిద్యాలయం డాక్టరేట్ పట్టాను అందుకున్నారు. ఓయూ తెలుగు విభాగానికి చెందిన ప్రొఫెసర్ ఎస్.వి. సత్యనారాయణ పర్యవేక్షణలో పరిశోధన నిర్వహించారు. మహబూబ్‌నగర్ జిల్లా అత్యకూరుకు చెందిన శ్రీదేవి గతంలో ఓయూలోనే ఎం.ఎ (తెలుగు) పూర్తి చేయడమే కాకుండా ఆమె రాసిన పలు నవలలు, వ్యాసాలు, కథలు, విశ్లేషణలు, వివిధ దినపత్రికలలో ప్రచురితమయ్యాయి.

రోటరీ క్లబ్ చైర్మన్‌కు సన్మానం నేడు

సికింద్రాబాద్, ఆగస్టు 24 (ఆన్‌లైన్): హైదరాబాద్ సదుత్తనకు వచ్చిన రోటరీ ఇంటర్నేషనల్ పొందిన చైర్మన్ కాన్స్టిట్యూషన్ హామర్‌కు సన్మాన కార్యక్రమం నిర్వహిస్తున్నామని రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ ఈస్ట్ డైరెక్టర్ ఎ.ఎం.శిరీష్ ఒక ప్రకటనలో తెలిపారు. బుధవారం సాయంత్రం హస్సేన్‌సాగర్ సమీపంలోని హోటల్ మారియట్‌లో జరిగే ఈ సభకు నగరంలోని 93 రోటరీ క్లబ్‌ల కార్యవర్గ సభ్యులందరూ పాల్గొంటారని, రోటరీ క్లబ్ డిస్ట్రిక్ట్ గవర్నర్ రాజ్యలక్ష్మి సభాధ్యక్షత వహిస్తారని తెలిపారు.

పేద విద్యార్థులకు నోట్‌బుక్కుల పం

నోట్‌బుక్కులను అందిస్తున్న ఎస్‌పీహెచ్ సీఈఓ సుధీర్‌నాథ్, చిత్రంలో స్వామి ముహీశ్వరానంద ఉన్నారు

హైదరాబాద్, ఆగస్టు 24 (ఆన్‌లైన్, సిటీబ్యూరో): సామాజిక సేవ కార్యక్రమంలో భాగంగా స్టేట్‌బ్యాంక్ ఆఫ్ హైదరాబాద్(ఎస్‌బీహెచ్) నిరుపేద విద్యార్థులను ఆదుకుంది.

దోమలగూడలోని మురికివాడల విద్యార్థులకు రూ.50వేల విలువైన నోట్‌బుక్కులను భారత్ సహకారంతో పంజాబీ కార్యక్రమంలో ఎస్‌బీహెర రర మేసేజర్ సుధీర్ భారత సేవాశ్రమసంఘ స్వామి ముహీశ్వరానందా పాల్గొన్నారు.

టీటీడీ తిరు నిలయంలో శ్రీవారి కల్యాణోత్సవం, రక్షాబంధ

హిమాయత్‌నగర్, ఆగస్టు 24 (ఆన్‌లైన్): రాఖీ పౌర్ణమి పండుగ్యంగా టీటీడీ తిరు నిలయంలో స్వామివారి కల్యాణోత్సవాన్ని సాంప్రదాయబద్ధంగా ఘనంగా నిర్వహించారు. కన్నుల పండువగా జరిగిన ఈ కార్యక్రమానికి నగరం నలుమూలల నుంచి పెద్ద సంఖ్యలో భక్త జనులు హాజరయ్యారు. ప్రతి ఏటా రాఖీ పౌర్ణమి రోజు స్వామి వారి కల్యాణాన్ని నిర్వహించడంతో పాటు రక్షాబంధన్ కార్యక్రమాన్ని కూడా సాంప్రదాయబద్ధంగా నిర్వహిస్తున్నారు. రాఖీ పండుగను దృష్టిలో ఉంచుకొని టీటీడీ సిబ్బంది భక్తులకు ఎలాంటి అసౌకర్యాలు అన్ని ఏర్పాట్లు చేశారు జామునుంచే స్వామి దర్శనం భక్తులు బారులు తీరారు. సమయంలో కల్యాణోత్సవమై మధ్యాహ్నం వరకు ఆనంతరం భక్తులు స్వామి దనం పొందిన రాఖీలను హైదరాబాద్ ధార్మిక మండలి ఎ.వి.ఎస్.రాజు, సభ్యురాలు భ, వెంకటేశ్వర మోటర్స్ ర్.రావు, టీటీడీ ధర్మప్రచార హైదరాబాద్ ప్రతినిధి ఆలయ ఇన్‌చార్జి రాజు, ఏ

'నటులు - జాతక యోగాలు' గ్రంథావిష్కరణ

రాంనగర్, ఆగస్టు 24 (ఆన్‌లైన్): మానవ జీవన వికాస క్రమంలోనే జ్యోతిషం, శాస్త్రీయ వికాసం జరిగిందని జ్యోతిషాస్థ్ర కోవిదుడు డాక్టర్ సీవీలీ సుబ్రహ్మణ్యం అన్నారు. మానస ఆస్ట్ర డియేటర్స్ ఆధ్వర్యంలో సోమవారం రాత్రి న్యూనల్లకుంటలోని సీజన్స్ హోటల్ సమావేశ మందిరంలో జరిగిన కార్యక్రమానికి ముఖ్య అతిథిగా విచ్చేసి ప్రసంగించారు. ప్రముఖ జ్యోతిష్య వాస్తు పండితురాలు డాక్టర్ ఈడ్పుగంటి పద్మజారాణి రచించిన 'నటులు - జాతక యోగాలు' అనే విశ్లేషణాత్మక గ్రంథాన్ని ఆయన ఆవిష్కరించారు. ఈ సందర్భంగా సుబ్రహ్మణ్యం మాట్లాడుతూ కాలానుగుణంగా పంచభూతాల ప్రభావంతో ఎన్నో అనుసానంగా జ్యోతిష్యశాస్త్రం న్నారు. అనంతరం గ్రం పద్మజారాణిని నిర్వాహ ఘనంగా సత్కరించారు. క్రత పవించిన ప్రముఖ రఘుశ్రీ ప్రసంగిస్తూ మ నాత్మక గ్రంథాలు రావా కత ఉందన్నారు. ఆనా లక్ష్మీరంజనం ప్రాక్యకా పాల్ డాక్టర్ ఎం.వాసు దుతూ జ్యోతిష్యశాస్త్ర సత్కర్మలను ఆచరిస్తూ ద నివారించే పద్ధతులను అ వల్ల ఒక దిక్సూచిగా న్నారు. వినయ్ పాణ్యం కర్తగా వ్యవహరించారు. సురేందర్, జేపీ రావు, సీవీ చారి, పైపా రాజేశ్వర్ రులు పద్మజారాణికి జ కాంక్షలు తెలియజేశారు.

గ్రంథాన్ని ఆవిష్కరిస్తున్న సీవీలీ సుబ్రహ్మణ్యం, రఘుశ్రీ, గ్రంథ కర్త పద్మజారాణి దంపతులు